క్లుప్తంగా

వర్క్‌షాప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు వర్క్‌షాప్‌లను సద్వినియోగం చేసుకోవాలని తెయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'బిల్డింగ్ మిషన్ లెర్నింగ్ వెబ్ అప్లికేషన్ త్రూ ఓపెన్ సోర్స్‌లో కోడ్ ప్లాట్‌ఫామ్' అనే అంశంపై నిర్వహిస్తున్న వర్క్‌షాప్ మంగళవారం రెండోరోజూ కొనసాగింది. వర్క్‌షాప్‌లో వీసీ హాజరై, ప్రసంగించారు. వర్క్‌షాప్ సావనీర్‌ను ఆవిష్కరించారు. మిషన్ లెర్నింగ్‌లో రకాలు, కే-మీన్స్ అల్గరిథం, హార్డ్‌డినిస్ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్ సీత సౌజన్య విద్యార్థులకు వివరించారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రిన్సిపాల్ అరతి, కన్వీనర్ నందిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో..

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. మన ఊరు-మన చరిత్ర అంశాలను వివరించారు. కామర్స్, ఆర్ట్స్ విద్యార్థులకు ప్రాజెక్టు గురించి వివరించారు. అధ్యాపకులు శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, సురేష్ పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరి



నిజామాబాద్ సిటీ: నగరంలోని గాయత్రినగర్ గాయత్రీమాతా మందిరంలో మంగళవారం రాత్రి డాక్టర్ శిరీష ఆలపించిన కర్ణాటక సంగీత కచేరి ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమంలో వైద్యులు రాఘవేందర్, రాంచందర్, జలగం తిరుపతిరావు, కవితారెడ్డి, రమాదేవి, ప్రసన్న, శ్రీపాద శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): పదో తరగతి విద్యార్థినులు జ్ఞాపకశక్తిని పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయుష్ వైద్యాధికారి లక్ష్మణ్‌రావు సూచించారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దని, పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు న్యూట్రిషన్స్ కిట్స్‌ను, ఆయుష్ ఆరోగ్య కరదీపిక, రాగి లడ్డులను పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీవేణి, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ డీ రవి, వార్డు సభ్యులు నవీన్, ఫార్మాసిస్ట్ ఉమా ప్రసాద్, దుర్గయ్య పాల్గొన్నారు.

ఇందల్వాయి: ఇందల్వాయి కేజీబీవీలో మంగళవారం ఆయూష్ ఆధ్వర్యంలో బాలికలకు సాంప్రదాయ వైద్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయూష్ ఆస్పత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ లక్ష్మన్‌రావు పదో తరగతి విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ రమేష్‌నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీ దాస్, కేజీబీవీ ప్రత్యేక అధికారి వర్ష, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'డిప్యూటీ చైర్మన్'కు సత్కారం



నిజామాబాద్‌నాగారం: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయనకు మేయర్ దండు నీతూకిరణ్ శేఖర్ స్వాగతం పలికి, సత్కరించారు. నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నగర బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిర్ప రాజు, కార్యదర్శి మురళి, రాజు, నూడా డైరెక్టర్ అక్తర్ ఖాన్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ శక్కర్‌కొండ కవితమోహన్ ప్రారంభించారు. డాక్టర్ మానస, సౌమ్య, సూపర్‌వైజర్ ఎల్లబిత్ రాణి, ఏఎన్‌ఎం సుజాత, భావాని, పంచాయతీ కార్యదర్శి సునీల్, రవి, ఆశ, అంగన్‌వాడి కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన జీపీలకు పక్కా భవనాలు

- రూరల్ నియోజకవర్గంలో 44జీపీలకు రూ.20లక్షల చొప్పున నిధులు
- స్థలాల ఎంపికలో అధికారులు నిమగ్నం



కమ్యూనిటీహాల్‌లో కొనసాగుతున్న వడ్డెర కాలనీ జీపీ కార్యాలయం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కొన్నేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించింది. ఈక్రమంలో ఇటీవల ఆయా జీపీలకు పక్కా పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మొత్తం నూతన 44 గ్రామపంచాయతీలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.20లక్షల చొప్పున రూ.8.80కోట్లు కేటాయించింది. ప్రభుత్వం తండాలు, చిన్న గ్రామాలను సుమారు నాలుగేళ్ల క్రితం గ్రామపంచాయతీలుగా గుర్తించింది. అప్పటి నుంచి అద్దె భవనాలు, ప్రభుత్వ భవనాల్లోనే పంచాయతీ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మోపాల్, నిజామాబాద్ రూరల్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ మండలాలు ఉన్నాయి. అందులో 170 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

తీరనున్న ఇబ్బందులు..

గ్రామ పంచాయతీ పాలకవర్గాలు సొంత భవనాల నుంచే పాలనను అందించాలని నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన 44 జీపీ కార్యాలయాల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరైన అన్ని గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించేందుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది వరకే చాలా గ్రామాల్లో ఎంపిక ప్రక్రియ మొదలైంది. కేవలం తండాలను జీపీలుగా మార్చిన చోట స్థలాలు లేక కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చుట్టూ అటవీ భూములు ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం అన్ని జీపీలకు నిధులు మంజూరు కావడంతో అద్దె భవనాలు, తాత్కాలిక కార్యాలయాల్లో కొనసాగుతున్న జీపీ సిబ్బందికి ఇబ్బందులు తొలగనున్నాయి. నిధులు మంజూరుపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్థలం ఎంపిక చేశాం..



ఒడ్డెర కాలనీ గ్రామ పంచాయతీకి నాలుగేళ్లుగా సొంత భవనం లేక కమ్యూనిటీహాల్‌లో జీపీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నాం. ఇప్పటికే స్థలం ఎంపిక చేసి, చదును చేశాం. వీలైనంత త్వరగా పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

–రాములు, సర్పంచ్, ఒడ్డెరకాలనీ, మోపాల్

నాలుగేళ్లుగా అద్దె భవనంలోనే..



జీపీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. పంచాయతీ కార్యాలయం కోసం ఇదివరకే ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశాం. నాలుగేళ్ల అద్దె భవనాల్లో కనీస సౌకర్యాల్లేక పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి, ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

–రమావత్ మోహన్ నాయక్, సర్పంచ్, జీకే తండా

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- కుల సంఘాలకు నిధుల మంజూరు పత్రాల అందజేత





వివిధ కుల సంఘాల సభ్యులకు నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో కుల సంఘాల కమ్యూనిటీ హాళ్లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్‌డీఎఫ్ ద్వారా మంజూరైన నిధుల మంజూరు పత్రాలను మంగళవారం ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని కులాల వారికి సమన్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్‌ఎస్ నేతలు చింత శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్ యాదవ్, ఎంపీపీ విమల, నాయకులు శ్రీనివాస్, పద్మారావు, సాయిలు ఉన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గురడికాపు సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన నిధుల మంజూరు పత్రాలను మంగళవారం ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్‌లోని తన స్వగృహంలో సంఘ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ గంగు బాలయ్య, సొసైటీ మాజీ సర్పంచ్ ఇట్టెడి గణేష్, గంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన నివాసంలో మంగళవారం మోపాల్, ఇందల్వాయి మండలాలకు చెందిన పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. నాయకులు సత్యనారాయణ, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల డిమాండ్
- నగరంలో చెప్పులు కుడుతూ నిరసన



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో చెప్పులు కుడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల నాలుగు లక్షల నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బోర్డు చైర్మన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి సంబంధించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. నగర కార్యదర్శి మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు వేణు, గణేష్, సాయి కిరణ్, రాహుల్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: గ్రూప్-1 పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అర్బన్ ఇన్‌చార్జి నీరడి లక్ష్మన్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం ధర్నా చౌక్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశారు. లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయలని లేకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల్లో పుష్కలంగా పోషకాలు





నగరంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నందిని.. గడ్కోల్‌లో మాట్లాడుతున్న విజయరాణి

నిజామాబాద్‌నాగారం: చిరు ధాన్యాల్లో పోషకాలు పుష్కలంగ ఉన్నాయని, వీటిని తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నందిని పేర్కొన్నారు. నగరంలోని మెప్మా కార్యాలయంలో మంగళవారం పోషణ్ పక్వాడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నందిని మాట్లాడుతూ మహిళలకు పోషకాహారం చిరుధాన్యాల వల్లే లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి స్వామి సులోచన, మెప్మా డీఎంహెచ్ మాధురి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ గడ్కోల్ సెక్టార్ సూపర్‌వైజర్ విజయరాణి మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, కొర్రలు ఇతర ధాన్యాలతో ఆరోగ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు చిరు ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ యశోద, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఉమెన్ కమిషన్ సభ్యురాలు సుధాం లక్ష్మి, సీడీపీఓ సౌందర్య, ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొని, మాట్లాడారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని వారు సూచించారు. ఎంపీడీవో నటరాజ్, ఐసీడీఎస్ సూపర్ వైజార్ బుజ్జి, ఐకెపి ఎపిఎం సునీత అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్):మండలంలోని మోపాల్, కంజర్, కులాస్‌పూర్, సిర్‌పూర్, నర్సింగ్‌పల్లి గ్రా మాల్లో ఆయా కళాశాలల ఎన్ఎస్ఎస్ శిబిరాలు మంగళవారం నాలుగో రోజు కొనసాగాయి. కంజర్, కులాస్‌పూర్ గ్రామాల్లో మహిళా కళాశాల ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మోపాల్‌లో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి



సుభాష్‌నగర్: జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ హామీనిచ్చారు. నగరంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో మంగళవారం నిజామాబాద్ అర్బన్, డిచ్‌పల్లి ప్రాజెక్టుల అంగన్‌వాడీ టీచర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అంతకుముందు అంగన్‌వాడీ టీచర్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ టీచర్ల అధ్యక్షురాలిగా సుజాత, కార్యదర్శిగా మంజుల, ఉపాధ్యక్షురాలిగా రుక్మిణి, కోశాధికారిగా కళ్యాణి, అలాగే డిచ్‌పల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలిగా సుజాత, కార్యదర్శిగా మంజుల, ఉపాధ్యక్షురాలిగా గంగామణి, సహ కార్యదర్శిగా సుమలత, కోశాధికారిగా కావేరి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు టీఎన్‌జీవో అండగా ఉంటుందని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. టీఎన్‌జీవో నాయకులు సుమన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇక్రిశాట్‌ను సందర్శించిన విద్యార్థులు



నిజామాబాద్‌అర్బన్: ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు(బీఎస్సీ లైఫ్ సైన్స్) మంగళవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌ను సందర్శించారు. బొటానికల్ టూర్‌లో భాగంగా ఇక్రిశాట్‌లో జరిగే పరిశోధనల గురించి విద్యార్థులకు ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ బాలమట్టి వివరించారు.

స్ఫూర్తి కలిగిస్తున్న 'ధాత్రి' కార్యక్రమాలు



నిజామాబాద్ సిటీ : ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఉప రవాణా శాఖ అధికారి వెంకటరమణ అన్నారు. మంగళవారం ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో ధాత్రి విశిష్ట సేవారత్న పురస్కారాలు- 2022 పేరుతో కార్యక్రమం నిర్వహించారు. కరోనా సమయంలో సేవలందించిన స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులకు నగదు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నేటి యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. అనంతరం ముత్యం నరేష్ (ఇందల్వాయి), వినయ్ (ఫుడ్ బ్యాంక్), రమణాచారి (శ్రీలక్ష్మి చేయుత), శ్రీరామ్ నవీన్ చారి(మన ఊరు మన బాధ్యత వెల్ఫేర్ సొసైటీ), డాక్టర్ మద్దుకూరి సాయిబాబు(ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ), పి.నర్సింగ్ రావ్(పోలీస్‌శాఖ)లకు పురస్కారాలు ప్రదానం చేశారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా తదితరులు ఉన్నారు.

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి





డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ జైపాల్.. తూంపల్లిలో మాట్లాడుతున్న రాములు నాయక్

- డిచ్‌పల్లి సొసైటీ మహాజన సభలో సభ్యుల తీర్మానం

డిచ్‌పల్లి: రైతులందరికీ ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిచ్‌పల్లి సహకార సంఘం (సొసైటీ) మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ అధ్యక్షతన మంగళవారం మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రోడ్లపై వడ్లు ఆరబోయవద్దని చెబుతోందని, మరి ఎక్కడ ఆరబోయాలని ప్రశ్నించారు. చైర్మన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సొసైటీ అకౌంట్‌లో రూ.62 లక్షల వరకు ధాన్యం కొనుగోలు డబ్బులు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్నాయన్నారు. మూడు సీజన్‌లకు కలిపి ఇంకా ప్రభుత్వం నుంచి రూ.కోటి 26లక్షల కమీషన్ డబ్బులు రావాల్సి ఉందని చైర్మన్ జైపాల్ వివరించారు. ఈ కమీషన్ డబ్బులు వస్తే సొసైటీ పరిధిలో ఆయా గ్రామాల్లో రైతులు కోరిన విధంగా గోదాంలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడతామని ఆయన తెలిపారు. వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాం, సర్పంచ్ గడ్డం రాధకిష్టారెడ్డి, డైరెక్టర్లు, రైతులు, సీఈవో కిషన్ పాల్గొన్నారు.

తూంపల్లిలో..

సిరికొండ: మండలంలోని తూంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా తూంపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములునాయక్ మాట్లాడుతూ.. సొసైటీలో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేపడతామన్నారు. వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు, భీమన్న, రూప్ సింగ్, సీఈవో దేవిలాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్లవెల్లిలో..

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం ఉదయం 10 గంటలకు మహాజన సభ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ సాంబార్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గం సభ్యులు, రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యనగర్ సీతారాముల ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణం, మహాగణపతి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్, కోశాధికారి సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో మారెమ్మ పండుగ



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో తమిళనాడుకు చెందిన కాలనీవాసులు మంగళవారం మారెమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మారెమ్మకు ప్రత్యేక పూజలు చేవారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు. సర్పంచ్ చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

రాహుల్‌కు భయపడే అనర్హత వేటు



ధర్పల్లి: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అంటే బీజేపీకి భయమని, ఆయనను ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో రూరల్ నియోజకవర్గస్థాయి సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో రూరల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి పాల్గొని, మాట్లాడారు. అదానీ వ్యవహారం గురించి పార్లమెంట్‌లో మాట్లాడినప్పటి నుంచే రాహుల్‌పై బీజేపీ కుట్ర చేసిందని పేర్కొన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని అణచి వేయాలన్న కుట్రతోనే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడిందని విమర్శించారు. నాయకులు ముప్పగంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, ఆయా మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,500	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,927	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	60	80	పచ్చిమిర్చి	35	60
దొండకాయ	35	60	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	50	70
పుదీనా	30	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- జాక్ వైక్ చాప్టర్-4 – 10.15,4.10
బలగం -1.20,7.30 ఆరెంజ్(తెలుగు)-10.20
స్క్రీన్-2- ఆరెంజ్-తెలుగు-10.30,7.30
జాక్ వైక్ చాప్టర్-4 -1.20,10.25
రంగమార్తాండ-4.30
స్క్రీన్-3- దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 4.30, 7.30, 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- జాన్‌విక్ చాప్టర్-4(తెలుగు), 12.00
జాన్ విక్ చాప్టర్-4(ఇంగ్లీష్), 3.30, 7.00, 10.30
స్క్రీన్-2 - రంగమార్తాండ-12.05
దాస్ కా దమ్కీ-3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్-4 (తెలుగు)-6.30
స్క్రీన్-3- కోస్టి -(తెలుగు) -10.20,1.20
గీతసాక్షిగా -(తెలుగు),4.05
రంగమార్తాండ -(తెలుగు)7.00,10.15 స్క్రీన్-4- తు జాతి మే మక్కర్(హిందీ),1.05
బలగం-(తెలుగు),4.35,10.20
ఫజామ్..ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి	దాస్ కా దమ్కీ
నటరాజ్	కోస్టి (తెలుగు)
లలితామహల్	రంగమార్తాండ
విజయ్	బలగం